ప్రజాజ్యోతి
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 30 | జూన్ | 2024 | పేజీలు : 5






# ధరణి దరఖాస్తుల పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు

**సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్..**

**పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్**

*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 29, ప్రజాజ్యోతి:*

జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ సమీక్షించారు. జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్ పుస్తకం, డేటా కరెక్షన్, జిపిఏ, ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ/నాలా, ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా పిపిబి, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్, అర్బన్ ల్యాండ్ మొదలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, అందుబాటులో

మిగతా 2 లో..



# డిష్యూం... డిష్యూం..!

- చైర్మన్ - వైస్ చైర్మన్ మధ్య వాగ్వివాదం..!
- వైస్ చైర్మన్ పై చేయి చేసుకున్న చైర్మన్..?
- వ్యక్తిగత విషయాల వల్లనే జరిగిన ఘర్షణ..?
- ఎమ్మెల్యే సర్ది చెప్పటడంతో చల్లబడిన వివాదం

2 లో

## భద్రాద్రి పవర్ ప్లాంట్‌లో పిడుగుపాటు



*మణుగూరు, జూన్ 29, ప్రజాజ్యోతి:*

విద్యుత్ కర్మగారమైన భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో శనివారం సాయంత్రం పిడుగు పడింది. కూడిన వర్షం కురిసింది. విద్యుత్ అవుట్ ఫుట్ ను ఇచ్చే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లపై పిడుగు పడటంతో భారీగా మంటలు ఎగిసి పడ్డాయి. ట్రాన్స్ఫార్మర్లు ఉండే ఆయిల్ కారణంగా మంటలు భారీగా ఎగసిపడ్డాయని అధికారులు గుర్తించారు. మంటల్ని అదుపు చేయడానికి రెండు ఫైర్ ఇంజన్లతో సిబ్బంది శ్రమించాల్సి వచ్చింది. గంటలపాటు ఫైర్ సిబ్బంది కష్టపడి మంటలను అదుపు చేశారు ఈ పిడుగుపాటు కారణంగా భద్రాద్రి పవర్ ప్లాంట్ కు భారీ నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.




## సింగరేణి ఏరియా ఆసుపత్రి పై యాజమాన్యానికి పట్టింపేది...?


- కార్మిక వర్గం ఆరోగ్యంపై యాజమాన్యానికి కనికరం లేదా...?
- దవాఖానాలో నిత్యం విద్యుత్ అంతరాయం..
- మౌలిక వసతులు కల్పనలో సింగరేణి అధికారుల నిర్లక్ష్యం..
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కార్మికులు...
- సోషల్ మీడియా వేదికగా ఆవేదన వ్యక్తం చేస్తున్న కార్మికులు..

*మణుగూరు, జూన్ 29, ప్రజాజ్యోతి :*

మణుగూరు సింగరేణి ఏరియా పరిధిలో ఉన్నటువంటి పీవీ కాలనీ ఏరియా హాస్పిటల్ లో నిత్యం విద్యుత్ సరఫరా అంతరాయాలు ఏర్పడుతున్నాయని,మౌలిక వసతులు లేక ఇబ్బందులకు రోగులు ఇబ్బందులకు గురవుతున్నా, క్యాజువాలిటీలో పనిచేయని ఇన్వర్టర్లు పెట్టి వాటితోనే హాస్పటల్ నడిపిస్తున్నారనీ కార్మిక కుటుంబాలు ఆరోపిస్తున్నారు సోషల్ మీడియా వేదికగా విస్తృత ప్రచారం కూడా నడుస్తున్నది . క్యాజువాలిటీలో పనిచేయని ఏసీలు పెట్టి ఏదైనా ఎమర్జెన్సీ వస్తే కార్మికులు నానా అవస్థలు పడుతున్నారనీ ఎన్నిసార్లు హాస్పిటల్ ఉప ముఖ్యవైద్యాధికారిణి గారికి చెప్పినా

మిగతా 2 లో..

# ధరణి దరఖాస్తుల పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు



(మొదటి పేజీ తరువాయి)

ఉన్న రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తరువాత సంబంధిత ధరణి దరఖాస్తులను ఆన్లైన్లో అప్డేట్ చేసి డిస్పోజ్ చేయాలని అన్నారు. ఆధార్ బయోమెట్రిక్ వేలి ముద్ర స్వీకరణ సంబంధించి ఎల్ పరికరాల వినియోగ గడువు ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలకు ఎల్ 1 బయోమెట్రిక్ పరికరాలు పంపడం జరిగిందని, వీటిని సరిగ్గా రీప్లేస్ చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం వారం రోజుల్లో పూర్తి చేసి ఆన్లైన్ లో పెండింగ్ ధరణి దరఖాస్తులు డిస్పోజ్ చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్ డి ఓ లు మధు, దామోదర రావు, తహసీల్దార్ లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారికి ఇరువైపులా పడేసిన చెట్లను అధికారులు వెంటనే తొలగించాలి....

## సిపిఐ మండల కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్



**ములకలపల్లి, జూన్29, ప్రజాజ్యోతి:**

రోడ్డు విస్తీరణ పనుల్లో భాగంగా గత నెల రోజుల క్రితం ములకలపల్లి మెయిన్ సెంటర్లో కొన్ని చెట్లను విద్యుత్ శాఖ అధికారులు నరికి పడవేసిన చెట్లను వెంటనే అధికారులు తొలగించాలని సీపీఐ మండల కార్యదర్శి ఎండి యూసుఫ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో చిరు వ్యాపారులతో కలసి ఆయన మాట్లాడారు. చెట్లను నరికి నెల రోజులు అయినా తొలగించకపోవడం వలన చిరు వ్యాపారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామపంచాయతీ అధికారులను సంప్రదిస్తే మాకు సంబంధం లేదు అంటున్నారని అన్నారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారికి ఇరువైపులా అడ్డంగా నరికి పడేసిన చెట్లను తొలగించాలని కోరారు. మూడు రోజుల్లో ఈ చెట్లను తొలగించని ఎడల పోరాటం చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి నరాటి రమేష్, వాంకుడత వీరు నాయక్, అనుముల సాయి, బైరు సాయి,చిరు వ్యాపారులు ఖమ్మంపాటి బంగారమ్మ, దుగ్గి నరసమ్మ, మంతెన ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# డిష్యుం... డిష్యుం...!

**ఇల్లందు, జూన్ 29, ప్రజాజ్యోతి:**

ఇల్లందు మున్సిపాలిటీలో నెలకొన్న వివాదాలు గత నెలలుగా సర్దుమనిగాయి. శనివారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో మరోసారి అగ్గి రాసుకున్నాయనే చెప్పొచ్చు. కౌన్సిల్ సమావేశంలో చైర్మన్, వైస్ చైర్మన్ ల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదం జరిగి చివరికి వ్యక్తిగత దూషణలకు దారితీసిందని సమాచారం. కౌన్సిల్ సమావేశం ప్రారంభం కాగానే పట్టణంలోని ఆమ్ బజార్ లో ప్రారంభించనున్న ఇంక్రోచ్మెంట్ పనులను నిలిపివేయాలని, మరికొన్ని నెలల్లో మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా సూచించారు. ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి ముఖ్యమని ఇంక్రోచ్మెంట్ పనులను నిలిపివేయడం సాధ్యం కాదని చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు సమాధానం ఇచ్చినట్టు తెలుస్తుంది. దీంతో చైర్మన్, వైస్ చైర్మన్ ల మధ్య మాటలు యుద్ధం మొదలై చివరికి వ్యక్తిగత విషయాలకు చేరిందని సమాచారం. వ్యక్తిగత విషయాలు కౌన్సిల్ సమావేశంలో మాట్లాడవద్దని ఎమ్మెల్యే సూచించినప్పటికీ అదే తంతు కొనసాగినట్లు తెలుస్తుంది. దీంతో కోపోద్రేకుడైన చైర్మన్, వైస్ చైర్మన్ పై చేయి చేసుకున్నట్లు సమాచారం. ఇంతలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మహిళా కౌన్సిలర్లు ఉన్న విషయాన్ని మరిచి ఒక హోదాలో ఉన్న మీరు ఇలా ఘర్షణలు పడతారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా మీ ఇరువురి ప్రవర్తన మార్చుకోవాలని సూచించినట్లు సమాచారం. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో జరిగిన ఈ వ్యవహారం రానున్న రోజుల్లో ఎక్కడికి దారితీస్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొందని పలువురు చర్చించుకుంటున్నారు.

# సింగరేణి ఏరియా ఆసుపత్రి పై యాజమాన్యానికి పట్టింపేది...?

(మొదటి పేజీ తరువాయి)

చెవిటి వారి ముందు శంఖం ఊదినట్లుగా నిర్లక్ష్యంగా మేడం గారు వ్యవహరిస్తున్నారని ఏది అడిగినా శేషగిరి డాక్టర్ గారిని అడగండి అంటూ పొడి పొడి సమాధానం ఇస్తున్నారని కార్మికుల ఆరోపిస్తున్నారు, సమస్యల నిలయంగా మారిన ఏరియా హాస్పిటల్ పై స్పందించే నాయకులే కరువయ్యారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, వర్షాకాలం ప్రారంభమైందని సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని దోమల నివారణకు ఇప్పటివరకు కాలనీలో ఫాగింగ్ ప్రారంభించలేదని అనుకొని అవాంతరం ఏర్పడితే ఎలా స్పందిస్తారో అర్థం కావటం లేదని కూడా కార్మికులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఏరియా బాస్ కి ఇవేవీ పట్టవు గనుక, ఏరియా హాస్పిటల్ లో వైద్య సేవలు మెరుగుపరచేటందుకు, దొంగతనాల నివారణకు సీసీ కెమెరాల ఏర్పాటుకు ఏరియా గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలతో పాటు ఇతర కార్మిక సంఘాలు కూడా స్పందించి పరిష్కారానికి కృషి చేయాలని ఏరియా కార్మికులు, కార్మిక కుటుంబాలు ముక్త కంఠంతో కోరుతున్నారు.

# శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి 12వ పుష్కర వార్షికోత్సవం

**భక్తిశ్రద్ధలతో చండీయాగం మహా కుంభాభిషేకం**

**భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం**





**మణుగూరు రూరల్, జూన్ 29, ప్రజాజ్యోతి:**

పీవి కాలనీ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి 12వ పుష్కర వార్షికోత్స వం పురస్కరించుకుని శనివారం ఆలయంలో చండీయాగం నిర్వహించారు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు కూడా చేపట్టారు, ఆలయ అర్చకులు రమేష్ అయ్యగారు నేతృత్వంలో ప్రచండ చండీయాగం రంగ రంగ వైభవంగా నిర్వహించారు, ఉదయం 5 గంటలకు అమ్మవారికి సుప్రభాత సేవ అభిషేకములు 6 గంటలకు గణపతి పూజ పుణ్యాహ వాచనం శ్రీ చక్రావణ నవదుర్గ దేవతల మరియు కుంభాభిషేకం కార్యక్రమంలో కూడా భక్తులు ప్రత్యేకించి దంప తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు, కాలనీ మరియు సమీప గ్రామాలు చెందిన భక్తులు పెద్ద ఎత్తున శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించు కుని మొక్కులు చెల్లించుకున్నారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్య క్రమాలు కూడా నిర్వహించారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.

# మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్ జి. వేంకటేశ్వర రెడ్డి

**మణుగూరు, జూన్ 29, ప్రజాజ్యోతి:**

సింగరేణి కాలరీస్ డైరెక్టర్ (ప్లానింగ్ & ప్రాజెక్ట్) జి వేంకటేశ్వర రెడ్డి తమ అధికారిక పర్యటనలో భాగంగా శనివారం నాడు మణుగూరు ఏరియా కు విచ్చేసి ఏరియా జనరల్మేనేజర్ దుర్గం రామచందర్ తో కలసి పీకేఓసి-2 వ్యూ పాయింట్ ను సందర్శించి క్వారిలోజరుగుతున్న బొగ్గు ఉత్పత్తిని, యంత్రాల ద్వారా బొగ్గు లోడింగ్ ప్రక్రియను పరిశీలించడం జరిగింది. అనంతరం డైరెక్టర్ (ప్లానింగ్ & ప్రాజెక్ట్) శ్రీ జి వేంకటేశ్వర రెడ్డి పీకేఓసి-4 అధికారులతోజరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ... మణుగూరు ఏరియాలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని బొగ్గు ఉత్పత్తికి నిర్దిష్టమైన ప్రణాళికలు వెంటనే రూపొందించుకోవాలి. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో పూర్తి స్థాయిలో రక్షణ పాటిస్తూ మణుగూరు ఏరియా 2024-25 వార్షికబొగ్గు ఉత్పత్తి లక్ష్యమైన 126.5 లక్షల టన్నుల నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేస్తూ ఏరియాకు నిర్దేశించిన బొగ్గు మరియు ఓబి లక్ష్యాలను చేరుకునేందుకు రోజు వారిగా లక్ష్యాలను సాధించాలని,పని గంటలు పూర్తి సద్వినియోగ పర్చుకుంటూ యాంత్రిక శక్తిని సంపూర్ణంగావినియోగించుకుంటూ బొగ్గు ఉత్పత్తి మరియు ఓబి వెలికితీత మరియు బొగ్గు సరఫరాలోఎలాంటి ఆటంకం కలుగకుండా తగిన ప్రణాళికలు రూపొందించుకొని లక్ష్య సాధనకు పాటుపడాలి. తద్వారా ఏరియా వార్షిక లక్ష్యాన్ని సాధించడంతో పాటు కంపెనీ వార్షిక లక్ష్యమైన 72 మిలియన్టన్నుల బొగ్గు ఉత్పత్తికి తోడ్పడేలా మణుగూరు ఏరియా ఉద్యోగులు, సుపర్వైజర్లు, అధికారులుతన వంతు బాధ్యత నిర్వర్తించాలి. వర్షాకాలంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. భారీ వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలుగకుండా ఓపెన్ కాస్ట్ గనులలో చేరే వర్షపు నీటినిడి పార్ట్మెంటల్ మరియు ఔట్ సోర్సింగ్ ద్వారా బయటకు పంపే నా ముందస్తు చర్యలు చేబట్టిసరిపడా మోటార్లు కండిషన్లో ఉండేలా సంబంధిత బాధ్యులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలనిడైరెక్టర్ ప్లానింగ్ & ప్రాజెక్ట్ జి వేంకటేశ్వర రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ పికేఓసి రాంబాబు , డిజిఎం (ఐఈ) కే వెంకట్ రావు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**జూలూరుపాడు, జూన్ 29, ప్రజాజ్యోతి**

జూలూరుపాడు మండలంలోని పాపకోల్లు కి చెందిన నాగేశ్వరరావుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. వివరాల్లోకెళితే.. భీమ్లా తండాకు చెందిన బాదావత్ తావుర్యా తన పొలంలో పనులు చేస్తుండగా అదే గ్రామానికి చెందిన మద్దిశెట్టి నాగేశ్వరరావు కులం పేరుతో దూషిస్తూ విచక్షణారహితంగా కొట్టారు. మనస్థాపానికి గురైన తావుర్యా పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడటంతో స్థానిక పోలీస్ స్టేషన్లో బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ , కేసు నమోదైంది.



# బొగ్గు నేలపై గడ్డి పోసను కూడా ముట్టనివ్వం: టీబిజికెయస్ నాయకులు నాగెల్లి

**మణుగూరు, జూన్ 29, ప్రజాజ్యోతి**

తెలంగాణ రాష్ట్రానికి కొంగు బంగారం గా నిలుస్తున్న సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసి దివాలా సంస్థగా చిత్రీకరించి బడాబాబులకు కోట్లాది రూపాయలు విలువ చేసే సంపదను దోచిపెట్టాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వ వైఖరిని కార్మిక వర్గం తిప్పికొట్టాలని ఏరియా టిబిజికెయస్ నాయకులు నాగెల్లి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ప్రకటన విడుదల చేశారు. మూడో సారి అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్ వారి దోస్తుల పరిశ్రమలకు అవసరమైన ఖనిజ సంపద ముడి సరుకును తరలించేందుకు తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ లో 10 వ వేల ప్రక్రియ ప్రారంభించారని ఆయన విమర్శించారు. 67 గనులు వేలం వేయడానికి శ్రీకారం చుట్టగా అందుకో తెలంగాణ రాష్ట్రానికి చెందిన శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ ఉందని ఆ గనిని వేలం పాట ద్వారా ఉపసంహరణ చేసి సింగరేణికి ఆ గనిని ఏలాంటి షరతులు లేకుండా అప్పగించాలని ఆయన డిమాండ్




చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబించకుండా అన్ని రాష్ట్రాలను సమానంగా చూడవలసిన గురుతుల బాధ్యత మోడీ ప్రభుత్వంపై ఉందని ఆయన తెలిపారు. గుజరాత్ లో రెండు పబ్లిక్ అండర్ టేకింగ్ సంస్థలకు 2015 వ సంవత్సరంలో ఐదు కోర్ బ్లాకులను కేటాయించినారని, తమిళనాడు బిజెపి అధ్యక్షుడు అన్నమలై అభ్యంతరం తెలిపితే అప్పుడు కూడా ఎలాంటి వేలం లేకుండా లిగ్నేట్ గనులను కేటాయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఒక్కఎంపీ లేని తమిళనాడులో ఆ పార్టీ నాయకుడు కోరితే కేంద్రం స్పందించి ఎలాంటి వేలం లేకుండా గనులు కేటాయించడం జరిగిందని అదే తరహాలో తెలంగాణ రాష్ట్రంలో కూడా వేలం పాటి లేకుండా గనులు కేటాయించాలని కోరారు. వేలం లేకుండా సింగరేణికి బొగ్గు గనులు కేటాయించాలని కోరుతామని చెప్పిన కాంగ్రెస్ నేడు నోరు మెదపడం లేదని పైగా వేలంపాటకు గౌరవ అతిథిగా ఉప ముఖ్యమంత్రి హోదాలో భట్టి విక్రమార్క వెళ్లి వేలం పాటను ప్రారంభించడం ఏతరహానీతో కార్మిక వర్గం అర్థం చేసుకోవాలని సింగరేణి పరిరక్షణ చేసే దమ్మున్న నాయకుడు కేసీఆర్ మాత్రమే అని ఆయన నేతృత్వంలో సింగరేణి పరిరక్షించుకోవడానికి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. అందులో భాగంగా జులై 1న ఏరియాలోని అన్ని గనులు డిపార్ట్మెంట్లలో నల్ల బ్యాడ్జిల నిరసన గని అధికారికి వినతి పత్రం అందచేత, 3 న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మల దగ్ధం, 6 న జిఎం కార్యాలయం ఎదుట ధర్నా, 09 న గోదావరిఖనిలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం అనంతరం భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి బొగ్గు గనులను సింగరేణికి కేటాయించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చే పోరాటాలు చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామచారి, మస్తాన్, నాగేశ్వర రావు, బంగారి పవన్ కుమార్, ఇమ్రాన్, నరేందర్, శ్రీనివాస్, రమేష్,రామకృష్ణ, ఇజ్రాయెల్, రేవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందుతున్న కంకటి యశోదకి ఘనంగా సన్మాన ఉత్సవం

**భద్రాచలం, 29 జూన్, ప్రజాజ్యోతి:**

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది తప్పనిసరి, తాను చేస్తున్న ఉద్యోగానికే కానీ జీవితానికి కాదని, ఉద్యోగి ఉద్యోగంలో చేరినప్పుడే రిటర్మెంట్ అనేది తప్పదని, ఉద్యోగం చేసిన అన్ని రోజులు అధికారుల మన్ననలు పొందినప్పుడే తాను చేసిన ఉద్యోగానికి సార్ధకత లభిస్తుందని పి ఎమ్ ఆర్ సి ఏ సి ఎం ఓ రమణయ్య అన్నారు. శనివారం నాడు ఐటీడీఏ ప్రాంగణంలోని పీ ఎం ఆర్ సి సమావేశ మందిరంలో జూన్ 30 నాడు ఉద్యోగ పదవీ విరమణ పొందుతున్న కార్యాలయం సహాయకురాలు కంకటి యశోద సన్మాన ఉత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంకటి యశోద డైలీ వేజ్ వర్కర్ గా 1988వ సంవత్సరంలో జేడీ టిసిఆర్టిఐ భద్రాచలం కార్యాలయంలో విధులలో జాయిన్



అయిందని, అనంతరం ప్రాజెక్ట్ అధికారుల క్యాంపు కార్యాలయంలో వంట మనిషిగా పనిచేయడం జరిగిందని అన్నారు. యశోద పనితనానికి మెచ్చి విధుల పట్ల అంకితభావంతో పనిచేయడంతో అప్పటి అధికారులు ఆమెను 1995 జూన్ మాసంలో రెగ్యులర్గా కార్యాలయం సహాయకురాలుగా నియమించడం జరిగిందని, అప్పటినుండి ఇప్పటివరకు పిఈటిసి, పి ఎం ఆర్ సి కార్యాలయంలో అనారోగ్య సమస్యలతో శరీరం సహకరించకున్నా తన ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించిందని అన్నారు. అనంతరం ఉద్యోగ పదవీ విరమణ పొందుతున్న కంకటి యశోద మాట్లాడుతూ 1988వ సంవత్సరంలో డైలీ వేజ్ వర్కర్ గా అధికారుల వద్ద వంట చేయడానికి ఇంటి పనులు చేయడానికి నియమించుకోవడం జరిగిందని, నా యొక్కపనితనాన్నిమెచ్చి అధికారులు నాకు రెగ్యులర్గా కార్యాలయం సహాయకురాలుగా పెర్మనెంట్ గా తీసుకోవడం జరిగిందని అన్నారు. డైలీ వేజ్ గా నియమించబడ్డప్పుడు జాయింట్ డైరెక్టర్, టిసిఆర్ టిఐ దగ్గర పనిచేశానని రెగ్యులర్గా అటెండర్ గా ఉత్తర్వులు ఇచ్చినప్పుడు పిఎటిసి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయము మరియు పి ఎమ్ ఆర్ సి కార్యాలయంలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్నానని 29 సంవత్సరాల సర్వీసులో నాకు సహకరించిన అధికారులకు నా తోటి సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందుతున్న యశోదకు డిడి ట్రైబల్ వెల్ఫేర్, పీఎంఆర్సి, ఐటీడీఏ సిబ్బంది ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకురాలు ప్రమీల బాయ్, గురుకులం ఏవో కృష్ణార్జున, డిడి ట్రైబల్ వెల్ఫేర్, ఐ టి డి ఏ, పి ఎమ్ ఆర్ సి, టి సి ఆర్ టి ఎన్ టి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూలై 1 న కగార్ వ్యతిరేక దినంగా పాటించండి

**మావోయిస్టు పార్టీ భద్రాద్రి-అల్లూరి జిల్లాల డివిజనల్ కార్యదర్శి ఆజాద్**

**భద్రాచలం, జూన్ 29, ప్రజాజ్యోతి:**

ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులపై జరుగుతున్న దాడులకు నిరసనగా జూలై 1వ తేదీన కగార్ వ్యతిరేకత దినంగా పాటించాలని మావోయిస్టు పార్టీ భద్రాద్రి – అల్లూరి జిల్లాల డివిజన్ కార్యదర్శి ఆజాద్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో పిలుపునిచ్చారు. దండకారణ్యంలో రాజ్యాధికారం కోసం, జల్ జమీన్ జంగిల్ కొరకు


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్ట్)
భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ (బీకే-ఏఎస్ఆర్)
తేది:29-06-2024

పత్రికాప్రకటన

ప్రపంచ కగార్ వ్యతిరేక దినం పాటించండి

జులై 1, ప్రపంచ కగార్ వ్యతిరేక దినం పాటించాలని భారత ప్రజాయుద్ధ అంతర్జాతీయ సంఘీభావ కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్టు) భద్రాద్రి కొత్తగూడెం -అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ ముందుగా భారత ప్రజాయుద్ధ అంతర్జాతీయ సంఘీభావ కమిటీకి మా పార్టీ రెడ్ సెల్యూట్స్ అందచేస్తుంది. [illegible]

విప్లవ ప్రతిఘాతుక ఆపరేషన్ "కగార్" ను ఓడిద్దాం!
ఆపరేషన్ "కగార్"కు వ్యతిరేకంగా జులై 1 న నిరసన దినంగా పాటిద్దాం !!
భారత విప్లవోద్యమాన్ని పురోగమింపచేద్దాం!
భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) వర్ధిల్లాలి!

ఇట్లు
విప్లవాభివందనంతో
ఆజాద్

పోరాడుతున్న విప్లవకారులు, ఆదివాసీలపై కగార్ పేరుతో సైనిక బలగాలతో గత ఆరు నెలలుగా మారణ హోమం సృష్టిస్తున్నారని ఆరోపించారు. బీజాపూర్ జిల్లా ముదవెండి గ్రామంలో ఆరు నెలల చిన్నారితో ప్రారంభమయిన ఊచకోత నేటికీ కొనసాగుతోందన్నారు. ఆరు నెలల చిన్నారి నుండి మొదలుకుని ఆరు పదుల దాటిన వృద్దులను కూడా వదక కుండా సామూహిక హత్యాకాండకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. జనవరి నుండి ఇప్పటి వరకు 125 మందికి పైగా హత్యలు చేసారని ఆరోపించారు. పిట్టపడా బిపురుబట్టి, కొర్చిల్, పిడియా,అపటోకా, కాకూర్ లాంటి అవమానీయ చర్యలకు పాల్పడుతూ నరసంహారం సృష్టిస్తున్నారని ఆజాద్ ఆరోపించారు. హత్యకు గురయిన వారికి డ్రస్సులు తొడిగి ఎన్ కౌంటర్ లుగా చిత్రీకరిస్తున్నారని విమర్శించారు. విప్లవ ప్రతిఘాతుక కగార్ ను మేధావులు, జర్నలిస్ట్ లు, రచయితలు, ప్రజాస్వామిక వాదులు ఖండిస్తున్నారని అన్నారు. దాదులను వెంటనే నిలిపి వేసి సైనికులను వెనక్కి రప్పించాలని డిమాండ్ చేసారు.

# ఆర్టీసీ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు ప్రదానం



**మణుగూరు, జూన్ 29, ప్రజాజ్యోతి**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మణుగూరు డిపో ఆధ్వర్యంలో రోజుకు లక్షే లక్ష్యం ఉద్యోగుల కర్తవ్యం వారి కుటుంబ సభ్యుల పాత్ర సహకారం అనే అంశంపై ఉద్యోగుల పిల్లలకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు ప్రభుత్వ వైద్యులు డాక్టర్ వెంకట్ నారాయణ శనివారం బహుమతులు ప్రదానం చేసారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ స్వామి మాట్లాడుతూ రోజుకు లక్షే లక్ష్యం ఉద్యోగుల కర్తవ్యం వారి కుటుంబ సభ్యుల పాత్ర సహకారం అనే అంశంపై ఉద్యోగుల పిల్లలకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీల్లో అనేకమంది ఉద్యోగుల పిల్లలు పాల్గొని వ్యాసరచన లను ఆర్టీసీకి సమర్పించడం జరిగిందన్నారు. వీటిని ప్రూఫ్ టీని చేసి అత్యంత ఉత్తమంగా రాసిన ముగ్గురు ఉద్యోగుల పిల్లలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. గెలుపొందిన వారి వివరాలుప్రథమ బహుమతి కుమారి పి లక్ష్మీ దుర్గ, ద్వితీయ బహుమతి కుమారి ఎస్ ప్రణీత, తృతీయ బహుమతి బి నిత్యశ్రీ లను ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరికి బహుమతులు అందజేసిన అనంతరం డిపో మేనేజర్ స్వామి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# డీఎస్ మృతికి పొదెం వీరయ్య సంతాపం

**భద్రాచలం, జూన్ 29, ప్రజాజ్యోతి:**



మాజీ మంత్రి, పీసీసీ మాజీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ మరణం పట్ల తెలంగాణ రాష్ట్ర పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య సంతాపం ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షునిగా పని చేసిన డీఎస్ కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీకి ఆయన విశిష్ట సేవలను అందించారని అభిప్రాయపడ్డారు. సామాన్య స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదిగిన డీఎస్ రాజకీయ నేతలెందరికో ఆదర్శంగా నిలిచారని ,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జయప్రదం చేయండి: రావులపల్లి రాంప్రసాద్

**భద్రాచలం, జూన్ 29, ప్రజాజ్యోతి:**



జూలై 3వ తేదీన దుమ్ముగూడెం మండలంలోని గంగోలు గ్రామం నందు వివిఆర్ ఫంక్షన్ హాల్లో జరిగే బిఆర్ఎస్ నియోజకవర్గస్థాయి విస్తృత స్థాయి సమావేశం జరగనుందని పార్టీ నాయకులు. కార్యకర్తలు. ప్రజా ప్రతినిధులు. ముఖ్య నాయకులు. ఉద్యమ నాయకులు. హాజరై జయప్రదం చేయాలని ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే. కాంతారావుగారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గారు మాజీ పార్లమెంటు సభ్యులు మాలోత్ కవిత ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధు మిగతా బిఆర్ఎస్ జిల్లా నాయకులు పాల్గొంటారని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ కోరారు.

## హెచ్‌డిఎఫ్‌సీ శాలరీ ఎకౌంటు ఉన్నవారికి ఉద్యోగులకు ప్రమాద బీమా పొడిగింపు

*ఇల్లందు, జూన్ 29, ప్రజాజ్యోతి:*



హెచ్‌డిఎఫ్‌సీ శాలరీ ఎకౌంటు ఉన్న ఉద్యోగులకు ప్రమాద బీమా కవరేజ్ పొడగించినట్లు ఏరియా జియం జాన్ ఆనంద్ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ బీమా కవరేజ్ లో భాగంగా ఉద్యోగి వ్యక్తిగత ప్రమాద మరణ కవరేజీ రూ. 40 లక్షలు, వ్యక్తిగత ప్రమాద మరణ కవర్ రూ. 10 లక్షల వంకు, ఉచిత శాశ్వత మొత్తం ప్రమాద వికలాంగ రక్షణ 40 లక్షలు, అదే విధంగా ఖాతాదారుడు మరణిస్తే అతడిపై ఆధారపడే పిల్లల కోసం ఎడ్యుకేషనల్ ప్రయోజనాలు రూ. 4 లక్షలు, అలాగే కాంట్రాక్టు ఉద్యోగులకు ఉద్యోగి వ్యక్తిగత ప్రమాద మరణ కవరేజీ రూ. 20 లక్షలు, వ్యక్తిగత ప్రమాద మరణ కవర్ రూ. 10 లక్షలు, ఉచిత శాశ్వత మొత్తం ప్రమాద వికలాంగ రక్షణ రూ. 20 లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఖాతాదారుడు మరణిస్తే అతడిపై ఆధారపడే పిల్లల కోసం ఎడ్యుకేషనల్ ప్రయోజనాలు రూ. 4 లక్షలతో పాటు హెచ్డిఎఫ్సి బ్యాంకు అదనపు వేతన ప్రయోజనాలు కూడా కల్పిస్తుందని పేర్కొన్నారు. జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ ఖాతా, ఇన్‌స్టంట్ కిట్,లభ్యతతో వేగవంతమైన, సమర్థవంతమైన ఖాతా తెరవడం ప్రక్రియ తద్వారా ఉద్యోగులు చెక్‌బుక్, డెబిట్ కార్డ్, నెట్ బ్యాంకింగ్, ఫోన్ బ్యాంకింగ్ పాస్‌వర్డ్ అక్కడికక్కడే, అన్ని శాఖలలో ఎనీవేర్ బ్యాంకింగ్ సౌలభ్యం, మిలీనియా డెబిట్ కార్డ్‌పై రూ. 1 కోటి ఉచిత ఇంటర్నేషనల్ ఎయిర్ యాక్సిడెంట్ డెత్ కవర్, జీతం ఖాతాకు లింక్ చేయబడిన డెబిట్ కార్డ్ ఉపయోగించి టిక్కెట్ కొనుగోలు మొదలగు ప్రయోజనాలను శాలరీ ఎకౌంటు ఉన్న ఉద్యోగులకు కల్పిస్తుందన్నారు. ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మడత రమ దంపతులను పరామర్శించిన కౌన్సిలర్లు



*ఇల్లందు, జూన్ 29, ప్రజాజ్యోతి:*

ఈనెల 22న అనారోగ్యంతో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మడత రమ తల్లి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ అత్తమ్మ బాలసాని సరోజ మృతి చెందడంతో శనివారం మున్సిపల్ కౌన్సిలర్లు పట్టణంలోని వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తోట లలిత శారద, సిలివేరి అనిత, సంద బిందు, పాబోలు స్వాతి, వాంకుడోత్ తార, సామల మాధవి, నాయకులు సిలివేరు సత్యనారాయణ, సంద ప్రవీణ్, లాలు, పాబోలు కిరణ్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## రేపే సొసైటీ ఆధ్వర్యంలో రైతు భరోసా అభిప్రాయ సేకరణ


*టేకులపల్లి, జూన్ 29, ప్రజాజ్యోతి:*



రైతుల కోసం రైతు భరోసా పథకం అమలుకు సొసైటీ ద్వారా నేడు రైతుల అభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు బేతంపూడి సొసైటీ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ లక్కినేని సురేందర్ రావు తెలిపారు. శనివారం టేకులపల్లి మండలం కేంద్రం సొసైటీ కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతుల కోసం రైతు భరోసా పథకం అమలుకు సొసైటీ సంఘం సభ్యులు, రైతుల అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వానికి పంపే కార్యక్రమం జులై 1 బేతంపూడి రైతు క్లస్టర్ సుఖాలబోడు రైతు వేదికలో సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని రైతులు హాజరై తమ అభిప్రాయాలను తెలపాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాద్రి కొత్తగూడెం వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లా సహకార అధికారులు తదితరులు పాల్గొంటారన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి

*జూలూరుపాడు, జూన్ 29, ప్రజాజ్యోతి:*



వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రజలకు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జూలూరుపాడు మండల మెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లకు బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు తంబర్ల నరసింహారావు, శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ తదితర వ్యాధుల నుండి ప్రజలను రక్షించాలని ,గ్రామాలలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలి ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో భారతీయ బోర్డ్ బంజారా పోరాట సమితి జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మావోల వ్యతిరేక కరపత్రాలు

*ఆళ్ళపల్లి, జూన్ 29, ప్రజాజ్యోతి:*

మావోయిస్టుల స్వార్థ ప్రయోజనాల కోసం అమర్చిన మందు పాతరలు పేలి అమాయక ప్రజలు బలవుతున్నారంటూ మండలంలోని లక్ష్మీపురం, కిచ్చనపల్లి, గ్రామాలలో మర్కోడు టు రేగళ్ల రోడ్లలో మావోయిస్టులకు వ్యతిరేకంగా పలుచోట్ల కరపత్రాలు వెలిశాయి. గురువారం మండలంలో పలుచోట్ల వెలిసిన కరపత్రాలలో వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవల ములుగు జిల్లా, వెంకటాపురం మండలం చొక్కాల గ్రామానికి చెందిన సుమారు 100 నుండి 150 మంది వరకు సమీప అడవిలో గల బెడెం మల్లన్న స్వామిని దర్శించుకోవడానికి కాలినడకన వెళ్లే క్రమంలో కర్రిగుట్టల వద్ద మావోయిస్టులు అమర్చిన మందు పాతర పేలి నిరుపేద బలహీన వర్గాలకు చెందిన చర్రా సునీత అనే అమాయక మహిళ ఎగిరి కింద పడిపోయిందని, ఈ ఘటనలో



ఆమె ఎడమ కాలు ఛిద్రమైందని, అక్కడి నుంచి క్షతగ్రాంతురాలని డోలిలో సుమారు 25 కిలోమీటర్లు మోసుకొచ్చి ములుగు జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించారని ఆవేదన వ్యక్తం చేస్తూ కరపత్రాలు వెలిశాయి. అలాగే మావోయిస్టుల స్వార్థ ప్రయోజనాల కోసం అమాయక పేద ప్రజలు బలైపోతున్నారని ఐ ఈ డి మందు పాతరలు బూబి ట్రాప్స్ లను పోలీసుల కోసం కాకుండా అమాయక ఆదివాసి గిరిజన పేద ప్రజల కోసం పెట్టి వారిని అడవికి దూరం చేయాలని చూస్తున్నారని కరపత్రాలలో పేర్కొన్నారు.

## వలస ఆదివాసీ గ్రామాల సమస్యలపై ఐటిడిఏ ముట్టడిని విజయవంతం చేయండి

**-సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా పార్టీ డివిజన్ నాయకులు కొండా చరణ్**

*చర్ల, జూన్ 29, ప్రజా జ్యోతి*

చర్ల మండలంలో వలస ఆదివాసుల పలు గ్రామాలను సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ నాయకత్వం సందర్శించి, ఆ పార్టీ డివిజన్ నాయకులు కొండా చరణ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం వలస ఆదివాసులను గిరిజనులే కాదని అవమానించిందని, దాని ప్రతిఫలమే నేడు అధికారాన్ని కోల్పోవడం,వలస ఆదివాసులకు పోడు భూములను సర్వే చేసి పట్టాలివ్వాలని, కులం, ఆదాయ సర్టిఫికెట్లు ఇచ్చి వారి పిల్లల చదువుకు, భవిష్యత్తుకు బాటలు వేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. విద్యా ,వైద్యం, మంచినీటి సరఫరా, విద్యుత్తు, రహదారి సౌకర్యాలను వలస ఆదివాసి గ్రామాలలో కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలలో ఇంటి నెంబర్లు కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వం వలసదివాసులపై వివక్షత చూపరాదని, వలస ఆదివాసుల పై



అటవీ శాఖ అధికారుల,దాడులను ,దౌర్జన్యాలను, పోలీసుల నిర్బంధనలకు వ్యతిరేకంగా జులై 1 వ తారీఖు న భద్రాచలం ఐటిడిఏ ముట్టడి కార్యక్రమాన్ని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా పార్టీ చేపడుతున్నదని,వలస ఆదివాసి గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా మండల కార్యదర్శి కొండా కౌశిక్, నాయకులు చెన్నం మోహన్ రావు , రమేష్, కన్నయ్య, లక్ష్మయ్య, రాజు, భద్రయ్య, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఉచిత విద్యుత్ అందజేయాలి

*బూర్గంపాడు, జూన్ 29 ప్రజాజ్యోతి*




తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలలో ఒకటైన పేదలకు గృహ వినియోగ దారులకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అందజేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ నాయకులు డి పున్నం చందు గురువారం కోరారు. రేషన్ కార్డులు లేకపోవడంతో అర్హులైయుండి ఉచిత విద్యుత్ పొందలేక పోవడం బాధాకరమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల నుండి రేషన్ కార్డు మంజూరి చేయనందున కార్డు పొందని నిజమైన హర్హులైన వినియోగదారులు ఉచిత కరెంట్ పథకం వర్తించక బిల్లు చెల్లిస్తూ తీవ్రంగా నష్టపోతున్నారని ప్రజా పాలన దరఖాస్తు రశీదు, కరెంట్ బిల్లు, ఆధార్ కార్డు తో బాటుగా రేషన్ కార్డు కూడా సంబందిత విద్యుత్ శాఖ వారి ద్వారా ఆన్ లైన్ చేయమంటున్నందున గత పదేండ్ల నుండి దరఖాస్తు ఇవ్వబడి కార్డు పొందని విషయం అధికారులకు, ప్రభుత్వానికి తెలిసికూడా రేషన్ కార్డు నమోదు చేయమనే నిబంధన పెట్టడం పట్ల మంది పేదలకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి ఉచిత కరెంటు మంజూరు కొరకు రేషన్ కార్డు లేకున్నా వర్తించే విధంగా సవరణ చేయాలని కోరారు.

## కాంగ్రెస్ పాలనలో "రైతు రుణమాఫీ" ఓ చారిత్రాత్మక నిర్ణయం

**రైతు పక్షపాతిగా నాడు వై.యస్... నేడు రేవంత్**
**సోషల్ మీడియా కోఆర్డినేటర్ "దునుకు రాము**

*బూర్గంపహాడ్, జూన్ 29, ప్రజాజ్యోతి:*



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన 6 నెలలు పూర్తికాకముందే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 31-వేలకోట్ల రూపాయల తో రైతులందరికీ ఒకే దఫాలో 2 లక్షల రుణమాఫీ చేయడం దేశంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయానికి శ్రీకారంచుట్టిందని పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ "దునుకు రాము" సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఒకే దఫాలో రుణమాఫీ చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ప్రకటించడం హర్షనీయమని, కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే ఆరునూరైనా తప్పని సరిగా అమలుచేసేందుకు నాందిపలుకుతుందని అందుకు సహకరించిన రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు రుణమాఫీపట్ల చొరవ చూపడం శుభపరిణామమన్నారు.

# రైతు భరోసా పథకం ప్రతి రైతుకు అందించాలి

**కొత్తగూడెం, జూన్29, ప్రజాజ్యోతి:**




రైతు భరోసాపథకం ప్రతి రైతు కు అందించాలని సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతురావు అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా పథకం పై రైతులయొక్క సూచనలు మరియు సలహాల నిమిత్తం ప్రత్యేక మహజన సభ సమావేశం సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు అధ్యక్షతన శనివారం కార్యాలయం లో ఏర్పాటు చేశారు . ఈ మహజన సభసమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి బాబు రావు మాట్లడతూ, జిల్లా లోని రైతుల నుండి రైతు భరోసా పథకం పై అభిప్రాయలు సెకరించి అట్టి అభిప్రాయలను ప్రభుత్వం నకు పంపుతామని కావున రైతులు "రైతు భరోసా పథకమ్ పై సూచనలు మరియు సలహాలు తెలియజేయాలని కొరినారు, సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు మాట్లాడతూ, రైతు భరోసా పథకం పై రైతుల సలహాలను రికార్డు చేసి ప్రభుత్వం నకు పంపుతామని రైతుల యొక్క అభిప్రాయలను గౌరవిస్తామని, అర్హత కలిగిన ప్రతి రైతుకు రైతు భరోసా పథకం వర్తింప చేయాలని తెలియజేసారు, ఈ ప్రత్యేక మహజన సభలో సొసైటి డైరెక్టరు,రైతులు తెలియజేసిన అభిప్రాయలను రికార్డు చేసి ప్రభుత్వం నకు పంపిచటం జరుగుతుంది. ఈ సంధర్భంగా ఇటివల ప్రభుత్వం ప్రకటించిన ఆదర్శ రైతులు అయిన వేల్పుల మల్లేష్, తాళ్లూరి పాపారావు, గొట్టిపాటి వెంకటేశ్వర్లు గార్లను సొసైటి తరుపున సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు ఘనంగా శాలువాలతో సన్మానించినారు, ఆదర్శ రైతుల వ్యవసాయం లో అవలభించే పథతులను రైతులకు వివరిస్తూ, వారి యొక్కఅనుభవాలను ఇతరరైతులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమం లో , అధనపు వ్యవసాయ సంచాలకుల )డి రమేష్, సొసైటి ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్నాధరావు, మానిటరింగ్ అధికారి జే. సోమయ్య, డిసిసిబ్యాంకు కొత్తగూడెం మేనేజర్ ఇ శాంతిరాగమయి, చుంచుపల్లి మండల అగ్రికల్చర్ అధికారి బి రాజేశ్వరరి, సుజాతనగర్ మండల అగ్రికల్చర్ అధికారి నర్మధ, కొత్తగూడెం మండల అగ్రికల్చర్ అధికారి బి గోపాల రావు, చైర్మన్ భూక్య రాంబాబు, సొసైటి డైరెక్టర్లు వేల్పుల మల్లేష్, బండి అమృతరావు, తీట్ల విజయకుమారి, పోటు వెంకటేశ్వర రావు, చంద్రగిరి శ్రీనివాస్ రావు, కంటేం సత్యనారాయణ, సొసైటి సెక్రటరి పండ్ల సారయ్య, ఆదర్శ రైతులు తాళ్లూరి పాపారావు, గొట్టి పాటి వెంకటేశ్వర్లు, రైతులు దర్మరాజుల శ్రీహరి, మడిపల్లి శ్రీనివాస్. తాళ్లురి ధర్మరావు, కోమారి రవీంధర్, కోటేష్, ఇంటూరి జనార్ధన్ రావు, రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గోన్నారు.

# రైతుల పంట రుణాలు మొత్తం మాఫీ చేయాలని వినతి

**జూలూరుపాడు, జూన్ 29, ప్రజాజ్యోతి:**



గతంలో సహకార సంఘాలు బ్యాంకుల ద్వారా రైతులు తీసుకున్న రుణాలను ఎటువంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ డిమాండ్ చేశారు. రైతుల రుణాలను ఎటువంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని కోరుతూ స్థానిక సహకార సంఘం అధ్యక్షులు చీమలపాటి బిక్షంకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా రెండు లక్షల రూపాయలను తక్షణమే రుణమాఫీ చేయాలని ఆయన కోరారు. గతంలో మాన్యువల్ పహానిలపై రైతులు రుణాలు తీసుకున్నారని, 2012 లో సీలింగ్ భూములు అసైన్మెంట్ భూములు కలిగిన రైతులు కూడా రుణాలు తీసుకున్నారని వీరి రుణాలు మొత్తం బకాయిలుగానే అధికారులు చూపెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టాదార్ పాస్ పుస్తకాలు ఉన్నవారి రుణాలనే మాఫీ చేస్తామని ప్రకటించటం మూలంగా చాలా మంది రైతులు నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 1/70 ఏజెన్సీ ఏరియాలో చాలామంది రైతులకు పట్టాలు లేకపోవడం మూలంగా గతంలో మాన్యువల్ పహనీలపై రుణాలు తీసుకున్నారని అట్టి రైతులు నేడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయం మూలంగా నష్టపోయే ప్రమాదమున్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా నాయకులు ఎదులాపురం గోపాలరావు, మండల కార్యదర్శి బానోత్ ధర్మ, రైతులు గుగులోతు రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఈపీ ఆపరేటర్ల పదోన్నతుల ఆర్డర్ కాపీలు వెంటనే ఇవ్వాలి

**సీ గ్రేడ్ పదోన్నతుల ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టాలి..**

**డీజీఎం పర్సనల్ ఎస్ రమేష్ కి వినతిపత్రం అందజేత.**

**మణుగూరు రూరల్, జూన్ 29, ప్రజాజ్యోతి:**



కొత్తగూడెం రీజియన్ స్థాయి లో మణుగూరు, కొత్తగూడెం సత్తుపల్లి, ఇల్లందు ఓ సి గనులలో పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్ల పదోన్నతులకు సంబంధించి ఏ గ్రేడ్ , బి గ్రేడ్ ఆర్డర్ కాపీలు వెంటనే ఇవ్వాలని, సీ గ్రేడ్ పదోన్నతుల ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టాలని కోరుతూ మణుగూరు ఏరియా ఈపి ఆపరేటర్ల ఆధ్వర్యంలో ఏరియా డీజీఎం పర్సనల్ సలగల రమేష్ కి శనివారం వినతి పత్రం అందజేసినట్లు ఆపరేటర్స్ నాయకులు యస్ డి నా సర్ పాషా విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం రీజియన్ స్థాయి ఈ పీ ఆపరేటర్ల పదోన్నతులకు సంబంధించి ఇప్పటికే ఏ గ్రేడ్, బి గ్రేడ్, ఖాళీల భర్తీ ప్రక్రియ పూర్తి అయినదని, పార్లమెంటు ఎన్నికల కోడ్ నేపథ్యం లో సంబంధిత ఆపరేటర్లకు ఆర్డర్ కాఫీ లు ఇవ్వడం లో జాప్యం జరిగిందని, ఎన్నికల కోడ్ ఎత్తివేశారు కనుక వెంటనే ప్రమోషన్ ఆర్డర్ కాపీలు పదోన్నతులు పొందిన ఆపరేటర్లకు అందజేసే విధంగా ఏరియా యాజమాన్యం తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు, అలాగే రీజియన్ స్థాయిలో డి గ్రేడ్ లో రెండు సంవత్సరాలు సర్వీస్ పూర్తిచేసిన ఆపరేటర్లకు సీ గ్రేడ్ పదోన్నతులు కల్పించేందుకు కూడా యాజమాన్యం చర్యలు చేపట్టాలని మనవి చేస్తున్నామన్నారు, ప్రమోషన్స్ ఆలస్యం కావడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని భవిష్యత్తులో పొందాల్సిన పదోన్నతులపై కూడా వీటి ప్రభావం పడుతుందని ఉత్పత్తి ఉత్పాదకతలలో ప్రధాన పాత్ర పోషించే ఈపి ఆపరేటర్లకు న్యాయం చేసే విధంగా బ్యాక్ డేట్ ఇవ్వడంతో పాటు వాటి బకాయిలు కూడా చెల్లించే విధంగా యాజమాన్యం చర్యలు చేపట్టాలని కోరారు.

# అంగన్వాడిలో నాణ్యమైన సరుకులు అందించాలి

**నాణ్యత లేని సరుకులు పంపిణీ పైన విచారణ జరిపించాలి**

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్**



**జూలూరుపాడు, జూన్ 29, ప్రజాజ్యోతి**

అంగన్వాడీ కేంద్రంలో నాణ్యమైన సరుకులు పంపిణీ చేయాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్ సంబంధిత ఐసిడిఎస్ జిల్లా డిడబ్ల్యూ విజ్ఞప్తి చేశారు. శనివారం జూలూరుపాడు మండలం పడమట నర్సాపురం జరిగిన అంగన్వాడీ కార్యకర్తల సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ ఐసిడిఎస్ కు ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు తో గర్భిణీ, బాలింత ,శిశు ,సంరక్షణ పోషణ కొరకు ఖర్చు పెడుతుందని, కానీ పోషకాహారం అందించాలని ఖర్చు చేస్తూ ఉంటే నాణ్యమైన సరుకులు పంపిణీ చేయవలసిన గుత్తేదారులు పురుగు పట్టన, బూజు పట్టిన కందిపప్పు , కారం, పప్పులు, గుడ్లు నాసిరక వస్తువులను కేంద్రాలకు సరఫరా చేస్తున్నారని ఆరోపించారు, ఇండెంట్ ప్రకారం గుడ్లు పప్పు నూనె పాలు అందించడం లేదని ప్రభుత్వ లక్ష్యాలని, ప్రజా ధనాన్ని, గుత్తేదారులు పసిపిల్లల నోటికాడ సొమ్మును లూటీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే ఐసిడిఎస్ అధికారులు పరిశీలించి బాధ్యులపై చర్యలు జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లకు , హెల్పర్లకు 18 వేత్తనం అందిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రిని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు ముత్యాల విశ్వనాథం , ఏఐటీయూసీ నాయకులు అనుమాల సాయి, భుక్యా లలిత ,సునీత, రమాదేవి ,స్రవంతి, సోనీ ,లలిత, తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం

**మహిళ సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ సంతోష్ రూప**




**బూర్గంపహాడ్, జూన్ 29, ప్రజాజ్యోతి:**

లింగ నిర్ధారణ పరీక్షలు చెయ్యడం చట్టరీత్య నేరం అని తెలిపిన మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ సంతోష రూప. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని వేల్పుల. విజేత ఆదేశాల మేరకు సంకల్ప మిషన్ శక్తి స్కీమ్ లో భాగంగా 100 రోజులు స్పెషల్ క్యాంప్ లో భాగంగాబుర్గంపహాడ్ కయూనిటీ హెల్త్ సెంటర్ లోని స్టాఫ్ కు లింగ నిర్ధారణ పరీక్షలు మరియు భ్రూణ హత్యలు అరికట్టాలని రూప తెలిపారు. ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ శ్రీ కృష్ణ, డాక్టర్ శాంతి ప్రియ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.